క్లుప్తంగా

సత్యవేడు ఆస్పత్రిలో వంద పడకలకు ప్రతిపాదన



మందుల స్టాకు వివరాలు తెలుసుకుంటున్న డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి

సత్యవేడు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ వైద్యశాలను వంద పడకల స్థాయికి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి తెలిపారు. గురువారం ఆయన సత్యవేడు కమ్యూనిటీ వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో మందుల స్టాకు పరిశీలించారు. వైద్యశాలలో ఈ నెలలో 20 మందికి ప్రసవాలు టార్గెట్ ఉందని, 10 లోపే చేస్తున్నారని, డెలివరీల టార్గెట్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యశాలలో డాక్టర్లు, నర్సుల సమష్టిగా పనిచేసి ఓపీ సేవలు పెంచాలని సూచించారు. నీరు, విద్యుత్, జనరేటర్ వసతులను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న ఆర్వోప్లాంట్ వినియోగంలోని తేవాలని సూచించారు. అనంతరం వైద్యశాలలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, ప్రశాంతి, కరణ్ , జగన్నాథం, జ్యోతి, మీనాక్షి ,అనిత తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల వితరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి చంద్రగిరికి చెందిన కొండారెడ్డి శంకరప్రసాద్ దంపతులు గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. దాతలకు స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేయించారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న తహసీల్దారు రాజశేఖర్

సత్యవేడు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బీఎల్ఓలకు ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో తహసీల్దారు రాజశేఖర్ మాట్లాడుతూ.. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌పై బీఎల్వోలు సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని , ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ సర్వే నిర్వహించే కార్యక్రమంలో డ్రెస్‌కోడ్ ఎలా ఉండాలో స్కిట్ రూపంలో ప్రదర్శించారు. ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులను సరి చేయాలని కోరారు. ఆధార్ కార్డు అవసరం లేకుండా గ్రామంలో నివసిస్తున్న వారికి ఓటు హక్కు కల్పించవచ్చని మాస్టర్ ట్రైనర్ రాఘవేంద్రం తెలిపారు. బీఎల్ఓల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీటీలు వెంకటేశ్వర్లు, త్యాగరాజు, ఆర్ఐ సురేష్, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి , 50 మంది బీఎల్ఓలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఇళ్ల స్థలాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి


ఏర్పేడు: ఇళ్లు లేని పేదలకు పార్టీలకతీతంగా 3 సెంట్లు ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ సదాశివపురంలో గురువారం సాయంత్రం గ్రామస్తులతో కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు గ్రామంలో మురుగు నీటి కాల్వలు, శ్మశాన వాటిక , ఇంటి స్థలాలు గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. గ్రామంలోని పాఠశాలను రాజులకండ్రిగకు మార్చారని, గ్రామంలోనే పాఠశాల ఉండాలని మహిళలు ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు పేరం ధనంజయులు నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, శివశంకర్ రెడ్డి, పొన్నా రావు, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

ఆ బడిలో నలుగురే..



బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని గాజులపెళ్లూరులోని ఫౌండేషన్ పాఠశాలలో నలుగురే విద్యార్థులు ఉన్నారు. వీరికి నరసింగరావు అనే ఉపాధ్యాయుడు పాఠాలను బోధిస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలను మరో చోటుకు మార్చడంతో ఫౌండేషన్ పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పాఠశాలలో ఒకటి, రెండు తరగతులకు కలిపి నలుగురే విద్యార్థులు ఉండటం గమనార్హం. -బుచ్చినాయుడుకండ్రిగ

కన్నీటి వ్యథ



బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని ఆర్.అనంతపురం చెరువు తూము మరమ్మతులకు గురై నీరు వృథాగా పోతోంది. చెరువు కింద 150 ఎకరాల పొలం ఉంది. తూము మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరుకుంది. ఫలితంగా నీరు వృథాగా పోతూ చెరువు ఖాళీ అవుతోంది. తూముకు మరమ్మతులు చేపట్టాలని రైతులు వాపోతున్నారు. - బుచ్చినాయుడుకండ్రిగ

నిరుపయోగ తొట్లు



పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్లను మండలంలో అన్ని గ్రామాల్లో నిర్మించారు. అయితే వాటికి నీటి కనెక్షన్ ఇవ్వడం మరిచారు. పశువుల దాహార్తిని తీర్చడానికి కూటమి ప్రభుత్వం ఉపాధి పథకం నిధులతో నిర్మించి, బిల్లులను సైతం పొందారు. అయితే తొట్లకు నీటి సరఫరాకు కనెక్షన్లు ఇవ్వడంపై శ్రద్ధ చూపలేదు. దీంతో వేసవి కాలం గడిచినా లక్ష్యం మాత్రం నెరవేరలేదు. - నారాయణవనం

మృత్యు వలయం

- మర్రికుంట సర్కిల్‌లో నిత్యం రోడ్డు ప్రమాదాలు
- ఇప్పటికే అనేక మంది మృత్యువాత
- నివారణ చర్యలు తీసుకోవడంలో జాప్యం
- బెంబేలెత్తుతున్న వాహనదారులు

మర్రిగుంట సర్కిల్ రక్తమోడుతోంది.. సర్కిల్ ఏర్పాటైన 6 నెలల వ్యవధిలోనే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సర్కిల్‌ను చూసి వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడం, ఎయిర్‌పోర్టుకు రాంగ్ రూట్‌లో కొంత దూరం వెళ్లాల్సి రావడం తదితర కారణాలతో మర్రిగుంట సర్కిల్ మృత్యువలయంగా మారుతోంది. అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టకపోతే మరిన్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం పొంచి ఉంది.

రేణిగుంట: కె.ఎల్.ఎమ్ సర్కిల్ నుంచి శ్రీకాళహస్తికి వెళ్లేందుకు నూతన నాలుగు లైన్ల రహదారిని నిర్మించారు. ఆ రహదారిలో నూతనంగా మర్రిగుంట గ్రామం వద్ద మూడు రోడ్లు కలిసే విధంగా సర్కిల్ ఏర్పాటు చేశారు. సర్కిల్ ఏర్పాటు చేసి సుమారు 6 నెలలు అవుతోంది. ఈ ఆరు నెలల వ్యవధిలో సుమారు పది మంది దాకా మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం ఆ సర్కిల్‌ను చూడగానే యమపురిని చూసినట్లు ఉందని వాహన దారులు బెంబేలెత్తుతున్నారు.

రేణిగుంట మండలం మర్రిగుంట సమీపంలో ఏర్పాటైన నూతన సర్కిల్‌లో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మరొక ప్రాణం పోక ముందే ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

లారీలు కాటా ఉండటం

సర్కిల్ వద్ద పెద్ద వాహనాలు వెయిట్ వేసే కాటా ఉంది. కాటాలోకి వెళ్లి రావడానికి ఒకే దారి ఉండడంతో కాటా వేసుకొని లారీ రివర్స్ లో బైపాస్‌లోకి వచ్చే క్రమంలో గతంలో ప్రమాదాలు జరిగాయి. హైవేలో అతివేగంగా వచ్చే వాహనాలు రివర్స్ వచ్చే వాహనాన్ని గమనించకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. అధికారులు ఆ కోణంలో చర్యలు తీసుకోవాలి.

రోడ్డులోనే పార్కింగ్ చేస్తూ..

ఆర్టీవో అధికారులు సర్కిల్లో తిరుపతికి వెళ్లే వైపు వచ్చే వాహనాలను ఆపడంతో వాహనాలు రోడ్డులోనే పార్కింగ్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది సర్కిల్లోనే మకాం వేసి అటు వచ్చే వాహనాలకు టార్చ్‌లైట్ వేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆర్టీవో అధికారుల వల్ల వాహనాలు విచ్చలవిడిగా ఆపడం వల్ల గతంలోనూ ప్రమాదాలు జరిగాయి. ఆర్టీవో, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది సర్కిల్లో కాకుండా మరొక చోట వాహనాల తనిఖీ నిర్వహిస్తే బాగుంటుందని వాహనదారులు తెలుపుతున్నారు.



మర్రి గుంట సర్కిల్

రాంగ్ రూట్‌లో వెళ్తూ..

నూతన రోడ్డు ఏర్పడినప్పటి నుంచి సర్కిల్ నుంచి విమానాశ్రయానికి వెళ్లాలంటే రాంగ్ రోడ్డులో 500 మీటర్లు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సర్కిల్ నుంచి విమానాశ్రయ రహదారి వరకు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొని పలువురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఇదేవిధంగా ద్విచక్ర వాహనాన్ని కారు ఎదురుగా ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. సోమవారం ఒకేరోజు ఇదే క్రమంలో రెండు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. గతంలోనూ అనేక ప్రమాదాలు జరగటం వలన అధికారులు సర్కిల్ నుంచి విమానాశ్రయ రహదారి వరకు సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.





హైవే పైకి రివర్స్‌లో వస్తున్న భారీ వాహనం



సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం



ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి(ఫైల్)

నివారణ చర్యలు శూన్యం

ప్రమాదాలు అనేకం జరిగి మృత్యువాత పడుతున్నా అటు నేషనల్ హైవే అధికారులు, ఇటు పోలీసులు గానీ ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వారానికి రెండు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 10 మంది దాకా దుర్మరణం చెందినా అధికారుల్లో కనీస స్పందన లేదనే విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

సర్కిల్లో వెళ్లాలంటేనే భయం



నూతనంగా ఏర్పడిన సర్కిల్లో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. వాహనం తీసుకొని సర్కిల్లోకి వెళ్లాలంటే భయమేస్తోంది. ఏ వాహనం ఎటువైపు నుంచి వస్తుందో తెలియడం లేదు.రోడ్డు పక్కనే వాహనాలు అధికంగా నిలుపుతున్నారు. ఇప్పటికే 10 మంది దాకా రోడ్డు ప్రమాదంలో మరణించారు. అధికారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

-రమేష్ డ్రైవర్ రేణిగుంట

ప్రమాదాల నివారణకు చర్యలు



నూతన సర్కిల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు అతివేగంగా రావడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం ప్రమాదాలకు ఒక కారణం.నేషనల్ హైవే అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లాం. లారీ కాటా సమస్యను పరిశీలిస్తాం. నిత్యం పెట్రోలింగ్ సిబ్బందిని సర్కిల్లో నియమించాం.

-మంజునాథరెడ్డి, సీఐ, రేణిగుంట రూరల్

ఏర్పేడులో జోరు వర్షం

ఏర్పేడు: ఏర్పేడులో గురువారం రాత్రి ఎడతెరపి లేకుండా జోరువాన కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో గ్రామీణ రోడ్లు బురదమయంగా మారాయి. ప్రజలు అవస్థలు పడ్డారు.

డిగ్రీ విద్యార్థి హఠాన్మరణం



భాస్కర్ (ఫైల్)

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ (21) పుత్తూరులో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం తన స్నేహితులతో కలిసి ఉదయం జాగింగ్ వెళ్తుండగా ఉన్నట్లుండి స్పృహ తప్పి కింద పడి పోయాడు. అతడితో పాటు ఉన్న స్నేహితులు అతన్ని వెంటనే సమీపంలోని ఊత్తుకోట్టై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యాధికారులు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు.

అక్రమ కట్టడాల తొలగింపు



ఇంటికి మార్కింగ్ ఇస్తున్న రెవెన్యూ అధికారులు

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లి హరిజనవాడలో రోడ్డును ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించి అక్రమ కట్టడాలను తొలగించారు. గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, వీఆర్వో రాకేష్ , కార్యదర్శి మల్లికార్జున, సర్వేయర్, పోలీస్ సిబ్బందితో హరిజనవాడకు చేరుకొని రోడ్డుకు అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. సర్వే చేసి అక్రమ కట్టడాలను తొలగించామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. అధికారులు వెళ్లిన తరువాత గ్రామంలో ఎటువంటి ఘర్షణ పడినా పోలీసుల చర్యలు తీసుకుంటారని డీటీ హెచ్చరించారు. ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి సిబ్బందితో పర్యవేక్షించారు.

నేడు 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో'



వాసుదేవనాయుడు


తొట్టంబేడు: చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ విభాగాల కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సమావేశం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తి , ఏర్పేడు , తొట్టంబేడు , రేణిగుంట మండలాల వెఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

నారాయణవనం: మండల కేంద్రమైన నారాయణవనంలో శుక్రవారం 'బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సారకాయలు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు స్థానిక బైపాస్ సమీపంలోని వినాయకస్వామి కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాబు ష్యూరిటీ మేనిఫెస్టో

ఏర్పేడు: నారా చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' ఆత్మీయ సమావేశానికి మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు హాజరు కావాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం 3 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని జరగనున్న సమావేశానికి పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తడి-పొడి చెత్తపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరత్నమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తలారివెట్టు, విజయగోపాలపురం గ్రామాల్లో గురువారం ఎంపీడీఓ వెంకటరత్నమ్మ తడి, పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి డస్ట్‌బిన్‌లలో వేయాలని, పారిశుద్ధ్య కార్మికులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మునెయ్య, ఏపీఓ దేవరి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



ఎంపీడీఓతో మాట్లాడుతున్న ఈఈ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో 17 లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఈఈ శ్రీనివాసరావు, డీఈ శేషాద్రి తెలిపారు. గురువారం వారు ఎంపీడీఓ వెంకటరత్నమ్మతో కలిసి ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో హౌసింగ్ పథకంలో 947 ఇళ్లు మంజూరు కాగా అందులో కాలనీల్లో 722 ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగిందని, 602 పూర్తి అయ్యాయని తెలిపారు. 120 ఇళ్లు వివిధ దశలల్లో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా వ్యక్తిగతంగా నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కాలనీల్లో కల్పించనున్న మౌలిక వసతులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఈ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని పాత రైస్‌మిల్ సమీపంలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు బుచ్చినాయుడుకండ్రిగలోని షాపులు, ఇళ్ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వ్యక్తిగా స్థానికులు గుర్తించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మృతి చెందినట్లు గుర్తించి మృతదేహన్ని అక్కడే వదిలేసి వెళ్లారు. గురువారం సాయంత్రం వరకు మృతదేహం అక్కడే ఉండడంతో స్థానికులు పోలీసులకు, గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. ఎస్ఐ విశ్వనాథనాయుడు స్పందించి మృతుడికి అంత్యక్రియలు చేపట్టాల్సిందిగా సిబ్బందికి సూచించారు. దీంతో గ్రామ ఉపసర్పంచ్ మునిరాజా పంచాయతీ సిబ్బంది, పోలీసులతో కలసి బుచ్చినాయుడుకండ్రిగలోని శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరి, కానిస్టేబుల్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్‌సిక్స్' అమలులో నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పి.మురళి

శ్రీకాళహస్తి: సూపర్‌సిక్స్ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి పేర్కొన్నారు. సీపీఐ నగర మహాసభను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి అంబేద్కర్ భవన్ వరకు సీపీఐ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా అమలు కావడంలేదన్నారు. తిరుపతి జిల్లా సీపీఐ 2వ మహాసభలను జయప్రదం చేసేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార, పట్టణ కార్యదర్శి గోపి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన విజ్ఞానగిరి కుమారస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22వ తేదీ వరకు వైభవంగా జరుగుతాయన్నారు. అయితే బయట ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అవసరమైన మరుగుదొడ్లు లేవన్నారు. ప్రస్తుతం బీపీ, షుగర్ వంటి ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కోరారు.

పాఠశాల కోసం.. పడిగాపులు



డీఈఓ కార్యాలయం ఎదుట ఎదురు చూస్తున్న గ్రామస్తులు

శ్రీకాళహస్తి మండలం యర్రగుడిపాడు, వేడాం గ్రామాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. తమ గ్రామాలలో వందల ఏళ్లుగా ఉన్న పాఠశాలలను నాలుగు కిలోమీటర్ల సుదూర ప్రాంతంలోని చిన్నమిట్ట కండ్రిగతో పాటు మరో ప్రాంతంలోని స్కూల్‌లో విలీనం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు పలు మార్లు కలెక్టర్‌ను, విద్యాశాఖాధికారులను కలసి విన్నవించారు. స్పందన లేకపోవడంతో బుధవారం ఆ గ్రామాలకు సుమారు 50 మంది మహిళలు, పెద్దలు, పురుషులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్దకు విచ్చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అధికారి కోసం వేచి చూస్తూ నీరసించి కార్యాలయం ఎదుటే మహిళలు పడుకోవడం కన్పించింది. పాఠశాలకు నూతన భవనాలు ఉన్నా మౌలిక సదుపాయాలు సరిగా లేవని విలీనం చేశామంటూ ఎంఈఓ చెప్పడం దౌర్భాగ్యమన్నారు. అనంతరం డీఈఓకు వినతి పత్రం ఇచ్చి వెనుదిరిగారు. -తిరుపతి సిటీ

సూర్యప్రభపై కుమారస్వామి చిద్విలాసం

శ్రీకాళహస్తి: విజ్ఞానగిరిపై ఉన్న కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం స్వామివారు సూర్యప్రభ వాహనంపై శ్రీకాళహస్తి పురవీధుల్లో ఊరేగారు. ముందుగా ఆలయ అలంకార మండపంలో శ్రీవల్లి, దేవసేన సమేత కుమారస్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్లను సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి, పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

భూత వాహనంపై స్వామి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వామి , అమ్మవార్లు గురువారం రాత్రి భూత వాహనంపై పురవీధుల్లో ఊరేగారు.



పురవీధుల్లో ఊరేగుతున్న కుమారస్వామి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాళహస్తి - సత్యవేడు :
90100 03139

క్లుప్తంగా

సత్యవేడు ఆస్పత్రిలో వంద పడకలకు ప్రతిపాదన



మందుల స్టాకు వివరాలు తెలుసుకుంటున్న డీసీహెచ్‌ఎస్ ఆనందమూర్తి

సత్యవేడు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ వైద్యశాలను వంద పడకల స్థాయికి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు డీసీహెచ్‌ఎస్ ఆనందమూర్తి తెలిపారు. గురువారం ఆయన సత్యవేడు కమ్యూనిటీ వైద్యశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో మందుల స్టాకు పరిశీలించారు. వైద్యశాలలో ఈ నెలలో 20 మందికి ప్రసవాలు టార్గెట్ ఉందని, 10 లోపే చేస్తున్నారని, డెలివరీల టార్గెట్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యశాలలో డాక్టర్లు, నర్సుల సమష్టిగా పనిచేసి ఓపీ సేవలు పెంచాలని సూచించారు. నీరు, విద్యుత్, జనరేటర్ వసతులను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న ఆర్వోప్లాంట్ వినియోగంలోని తేవాలని సూచించారు. అనంతరం వైద్యశాలలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, ప్రశాంతి, కరణ్ , జగన్నాథం, జ్యోతి, మీనాక్షి ,అనిత తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల వితరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి చంద్రగిరికి చెందిన కొండారెడ్డి శంకరప్రసాద్ దంపతులు గురువారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. దాతలకు స్వామి, అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేయించారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న తహసీల్దారు రాజశేఖర్

సత్యవేడు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బీఎల్‌ఓలకు ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్వోల శిక్షణ కార్యక్రమంలో తహసీల్దారు రాజశేఖర్ మాట్లాడుతూ.. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌పై బీఎల్వోలు సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని , ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ సర్వే నిర్వహించే కార్యక్రమంలో డ్రెస్‌కోడ్ ఎలా ఉండాలో స్కిట్ రూపంలో ప్రదర్శించారు. ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులను సరి చేయాలని కోరారు. ఆధార్ కార్డు అవసరం లేకుండా గ్రామంలో నివసిస్తున్న వారికి ఓటు హక్కు కల్పించవచ్చని మాస్టర్ ట్రైనర్ రాఘవేంద్రం తెలిపారు. బీఎల్‌ఓల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డీటీలు వెంకటేశ్వర్లు, త్యాగరాజు, ఆర్‌ఐ సురేష్, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి , 50 మంది బీఎల్ ఓలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా ఇళ్ల స్థలాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి


ఏర్పేడు: ఇళ్లు లేని పేదలకు పార్టీలకతీతంగా 3 సెంట్ల ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఏర్పేడు మండలం కందాడు పంచాయతీ సదాశివపురంలో గురువారం సాయంత్రం గ్రామస్తులతో కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు గ్రామంలో మురుగు నీటి కాల్వలు, శ్మశాన వాటిక , ఇంటి స్థలాలు గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. గ్రామంలోని పాఠశాలను రాజులకండ్రిగకు మార్చారని, గ్రామంలోనే పాఠశాల ఉండాలని మహిళలు ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు పేరం ధనంజయులు నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, శివశంకర్ రెడ్డి, పొన్నారావు, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

ఆ బడిలో నలుగురే..



బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని గాజులపెళ్లూరులోని ఫౌండేషన్ పాఠశాలలో నలుగురే విద్యార్థులు ఉన్నారు. వీరికి నరసింగరావు అనే ఉపాధ్యాయుడు పాఠాలను బోధిస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలను మరో చోటుకు మార్చడంతో ఫౌండేషన్ పాఠశాలకు విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. పాఠశాలలో ఒకటి, రెండు తరగతులకు కలిపి నలుగురే విద్యార్థులు ఉండటం గమనార్హం. -బుచ్చినాయుడుకండ్రిగ

కన్నీటి వ్యథ



బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని ఆర్.అనంతపురం చెరువు తూము మరమ్మతులకు గురై నీరు వృథాగా పోతోంది. చెరువు కింద 150 ఎకరాల పొలం ఉంది. తూము మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరుకుంది. ఫలితంగా నీరు వృథాగా పోతూ చెరువు ఖాళీ అవుతోంది. తూముకు మరమ్మతులు చేపట్టాలని రైతులు వాపోతున్నారు. - బుచ్చినాయుడుకండ్రిగ

నిరుపయోగ తొట్లు



పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్లను మండలంలో అన్ని గ్రామాల్లో నిర్మించారు. అయితే వాటికి నీటి కనెక్షన్ ఇవ్వడం మరిచారు. పశువుల దాహార్తిని తీర్చడానికి కూటమి ప్రభుత్వం ఉపాధి పథకం నిధులతో నిర్మించి, బిల్లులను సైతం పొందారు. అయితే తొట్లకు నీటి సరఫరాకు కనెక్షన్లు ఇవ్వడంపై శ్రద్ధ చూపలేదు. దీంతో వేసవి కాలం గడిచినా లక్ష్యం మాత్రం నెరవేరలేదు. - నారాయణవనం

మృత్యు వలయం

- మర్రికుంట సర్కిల్‌లో నిత్యం రోడ్డు ప్రమాదాలు
- ఇప్పటికే అనేక మంది మృత్యువాత
- నివారణ చర్యలు తీసుకోవడంలో జాప్యం
- బెంబేలెత్తుతున్న వాహనదారులు

మర్రిగుంట సర్కిల్ రక్తమోడుతోంది.. సర్కిల్ ఏర్పాటైన 6 నెలల వ్యవధిలోనే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. సర్కిల్‌ను చూసి వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడం, ఎయిర్‌పోర్టుకు రాంగ్ రూట్‌లో కొంత దూరం వెళ్లాల్సి రావడం తదితర కారణాలతో మర్రిగుంట సర్కిల్ మృత్యువలయంగా మారుతోంది. అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టకపోతే మరిన్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం పొంచి ఉంది.



మర్రి గుంట సర్కిల్

రేణిగుంట: కె.ఎల్.ఎమ్ సర్కిల్ నుంచి శ్రీకాళహస్తికి వెళ్లేందుకు నూతన నాలుగు లైన్ల రహదారిని నిర్మించారు. ఆ రహదారిలో నూతనంగా మర్రిగుంట గ్రామం వద్ద మూడు రోడ్లు కలిసే విధంగా సర్కిల్ ఏర్పాటు చేశారు. సర్కిల్ ఏర్పాటు చేసి సుమారు 6 నెలలు అవుతోంది. ఈ ఆరు నెలల వ్యవధిలో సుమారు పది మంది దాకా మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం ఆ సర్కిల్‌ను చూడగానే యమపురిని చూసినట్లు ఉందని వాహన దారులు బెంబేలెత్తుతున్నారు.

రేణిగుంట మండలం మర్రిగుంట సమీపంలో ఏర్పాటైన నూతన సర్కిల్‌లో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మరొక ప్రాణం పోక ముందే ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

లారీలు కాటా ఉండటం

సర్కిల్ వద్ద పెద్ద వాహనాలు వెయిట్ వేసే కాటా ఉంది. కాటాలోకి వెళ్లి రావడానికి ఒకే దారి ఉండడంతో కాటా వేసుకొని లారీ రివర్స్ లో బైపాస్‌లోకి వచ్చే క్రమంలో గతంలో ప్రమాదాలు జరిగాయి. హైవేలో అతివేగంగా వచ్చే వాహనాలు రివర్స్ వచ్చే వాహనాన్ని గమనించకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. అధికారులు ఆ కోణంలో చర్యలు తీసుకోవాలి.

రోడ్డులోనే పార్కింగ్ చేస్తూ..

ఆర్టీవో అధికారులు సర్కిల్లో తిరుపతికి వెళ్లే వైపు వచ్చే వాహనాలను ఆపడంతో వాహనాలు రోడ్డులోనే పార్కింగ్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో వ్యవసాయ మార్కెట్ సిబ్బంది సర్కిల్లోనే మకాం వేసి అటు వచ్చే వాహనాలకు టార్చ్‌లైట్ వేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఆర్టీవో అధికారుల వల్ల వాహనాలు విచ్చలవిడిగా ఆపడం వల్ల గతంలోనూ ప్రమాదాలు జరిగాయి. ఆర్టీవో, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది సర్కిల్లో కాకుండా మరొక చోట వాహనాల తనిఖీ నిర్వహిస్తే బాగుంటుందని వాహనదారులు తెలుపుతున్నారు.

రాంగ్ రూట్‌లో వెళ్తూ..

నూతన రోడ్డు ఏర్పడినప్పటి నుంచి సర్కిల్ నుంచి విమానాశ్రయానికి వెళ్లాలంటే రాంగ్ రోడ్డులో 500 మీటర్లు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సర్కిల్ నుంచి విమానాశ్రయ రహదారి వరకు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొని పలువురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం ఇదేవిధంగా ద్విచక్ర వాహనాన్ని కారు ఎదురుగా ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. సోమవారం ఒకేరోజు ఇదే క్రమంలో రెండు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. గతంలోనూ అనేక ప్రమాదాలు జరగటం వలన అధికారులు సర్కిల్ నుంచి విమానాశ్రయ రహదారి వరకు సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.





హైవే పైకి రివర్స్‌లో వస్తున్న భారీ వాహనం



సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం



ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి(ఫైల్)

నివారణ చర్యలు శూన్యం

ప్రమాదాలు అనేకం జరిగి మృత్యువాత పడుతున్నా అటు నేషనల్ హైవే అధికారులు, ఇటు పోలీసులు గానీ ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వారానికి రెండు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 10 మంది దాకా దుర్మరణం చెందినా అధికారుల్లో కనీస స్పందన లేదనే విమర్శలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

సర్కిల్లో వెళ్లాలంటేనే భయం



నూతనంగా ఏర్పడిన సర్కిల్లో ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. వాహనం తీసుకొని సర్కిల్లోకి వెళ్లాలంటే భయమేస్తోంది. ఏ వాహనం ఎటువైపు నుంచి వస్తుందో తెలియడం లేదు.రోడ్డు పక్కనే వాహనాలు అధికంగా నిలుపుతున్నారు. ఇప్పటికే 10 మంది దాకా రోడ్డు ప్రమాదంలో మరణించారు. అధికారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

-రమేష్ డ్రైవర్ రేణిగుంట

ప్రమాదాల నివారణకు చర్యలు



నూతన సర్కిల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు అతివేగంగా రావడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం ప్రమాదాలకు ఒక కారణం.నేషనల్ హైవే అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లాం. లారీ కాటా సమస్యను పరిశీలిస్తాం. నిత్యం పెట్రోలింగ్ సిబ్బందిని సర్కిల్లో నియమించాం.

-మంజునాథరెడ్డి, సీఐ, రేణిగుంట రూరల్

ఏర్పేడులో జోరు వర్షం

ఏర్పేడు: ఏర్పేడులో గురువారం రాత్రి ఎడతెరపి లేకుండా జోరువాన కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో గ్రామీణ రోడ్లు బురదమయంగా మారాయి. ప్రజలు అవస్థలు పడ్డారు.

డిగ్రీ విద్యార్థి హఠాన్మరణం



భాస్కర్ (ఫైల్)

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ (21) పుత్తూరులో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం తన స్నేహితులతో కలిసి ఉదయం జాగింగ్ వెళ్తుండగా ఉన్నట్లుండి స్పృహ తప్పి కింద పడి పోయాడు. అతడితో పాటు ఉన్న స్నేహితులు అతన్ని వెంటనే సమీపంలోని ఊత్తుకోటై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యాధికారులు గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు.

అక్రమ కట్టడాల తొలగింపు



ఇంటికి మార్కింగ్ ఇస్తున్న రెవెన్యూ అధికారులు

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లి హరిజనవాడలో రోడ్డును ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించి అక్రమ కట్టడాలను తొలగించారు. గురువారం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, వీఆర్వో రాకేష్ , కార్యదర్శి మల్లికార్జున, సర్వేయర్, పోలీస్ సిబ్బందితో హరిజనవాడకు చేరుకొని రోడ్డుకు అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. సర్వే చేసి అక్రమ కట్టడాలను తొలగించామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. అధికారులు వెళ్లిన తరువాత గ్రామంలో ఎటువంటి ఘర్షణ పడినా పోలీసుల చర్యలు తీసుకుంటారని డీటీ హెచ్చరించారు. ఎస్‌ఐ అరుణ్ కుమార్ రెడ్డి సిబ్బందితో పర్యవేక్షించారు.

నేడు ‘రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో’



వాసుదేవనాయుడు

తొట్టంబేడు: చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ విభాగాల కమిటీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సమావేశం శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తి , ఏర్పేడు , తొట్టంబేడు , రేణిగుంట మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

నారాయణవనం: మండల కేంద్రమైన నారాయణవనంలో శుక్రవారం ‘బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు స్థానిక బైపాస్ సమీపంలోని వినాయకస్వామి కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాబు ష్యూరిటీ మేనిఫెస్టో

ఏర్పేడు: నారా చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ ‘బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ’ ఆత్మీయ సమావేశానికి మండలంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు హాజరు కావాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్యయాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం 3 గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని జరగనున్న సమావేశానికి పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తడి-పొడి చెత్తపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరత్నమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తలారివెట్టు, విజయగోపాలపురం గ్రామాల్లో గురువారం ఎంపీడీఓ వెంకటరత్నమ్మ తడి, పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి డస్ట్‌బిన్‌లలో వేయాలని, పారిశుధ్య కార్మికులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మునెయ్య, ఏపీఓ దేవరి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



ఎంపీడీఓతో మాట్లాడుతున్న ఈఈ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో 17 లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఈఈ శ్రీనివాసరావు, డీఈ శేషాద్రి తెలిపారు. గురువారం వారు ఎంపీడీఓ వెంకటరత్నమ్మతో కలిసి ఇళ్ల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో హౌసింగ్ పథకంలో 947 ఇళ్లు మంజూరు కాగా అందులో కాలనీల్లో 722 ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగిందని, 602 పూర్తి అయ్యాయని తెలిపారు. 120 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా వ్యక్తిగతంగా నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కాలనీల్లో కల్పించనున్న మౌలిక వసతులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏఈ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

‘సూపర్‌సిక్స్’ అమలులో నిర్లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పి.మురళి

శ్రీకాళహస్తి: సూపర్‌సిక్స్ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి పేర్కొన్నారు. సీపీఐ నగర మహాసభను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి అంబేడ్కర్ భవన్ వరకు సీపీఐ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా అమలు కావడంలేదన్నారు. తిరుపతి జిల్లా సీపీఐ 2వ మహాసభలను జయప్రదం చేసేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార, పట్టణ కార్యదర్శి గోపి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, చాంద్‌బాషా పాల్గొన్నారు.

తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా వెలసిన విజ్ఞానగిరి కుమారస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని హిందూ ధార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్‌బాబు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22వ తేదీ వరకు వైభవంగా జరుగుతాయన్నారు. అయితే బయట ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అవసరమైన మరుగుదొడ్లు లేవన్నారు. ప్రస్తుతం బీపీ, షుగర్ వంటి ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని పాత రైస్‌మిల్ సమీపంలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు బుచ్చినాయుడుకండ్రిగలోని షాపులు, ఇళ్ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించే వ్యక్తిగా స్థానికులు గుర్తించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మృతి చెందినట్లు గుర్తించి మృతదేహన్ని అక్కడే వదిలేసి వెళ్లారు. గురువారం సాయంత్రం వరకు మృతదేహం అక్కడే ఉండడంతో స్థానికులు పోలీసులకు, గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ విశ్వనాథనాయుడు స్పందించి మృతుడికి అంత్యక్రియలు చేపట్టాల్సిందిగా సిబ్బందికి సూచించారు. దీంతో గ్రామ ఉపసర్పంచ్ మునిరాజా పంచాయతీ సిబ్బంది, పోలీసులతో కలసి బుచ్చినాయుడుకండ్రిగలోని శ్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరి, కానిస్టేబుల్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల కోసం.. పడిగాపులు



డీఈఓ కార్యాలయం ఎదుట ఎదురు చూస్తున్న గ్రామస్తులు

శ్రీకాళహస్తి మండలం యర్రగుడిపాడు, వేడాం గ్రామాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. తమ గ్రామాలలో వందల ఏళ్లుగా ఉన్న పాఠశాలలను నాలుగు కిలోమీటర్ల సుదూర ప్రాంతంలోని చిన్నమిట్ట కండ్రిగతో పాటు మరో ప్రాంతంలోని స్కూల్‌లో విలీనం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు పలు మార్లు కలెక్టర్‌ను, విద్యాశాఖాధికారులను కలసి విన్నవించారు. స్పందన లేకపోవడంతో బుధవారం ఆ గ్రామాలకు సుమారు 50 మంది మహిళలు, పెద్దలు, పురుషులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్దకు విచ్చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అధికారి కోసం వేచి చూస్తూ నీరసించి కార్యాలయం ఎదుటే మహిళలు పడుకోవడం కన్పించింది. పాఠశాలకు నూతన భవనాలు ఉన్నా మౌలిక సదుపాయాలు సరిగా లేవని విలీనం చేశామంటూ ఎంఈఓ చెప్పడం దౌర్భాగ్యమన్నారు. అనంతరం డీఈఓకు వినతి పత్రం ఇచ్చి వెనుదిరిగారు. -తిరుపతి సిటీ

సూర్యప్రభపై కుమారస్వామి చిద్విలాసం



పురవీధుల్లో ఊరేగుతున్న కుమారస్వామి

శ్రీకాళహస్తి: విజ్ఞానగిరిపై ఉన్న కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం స్వామివారు సూర్యప్రభ వాహనంపై శ్రీకాళహస్తి పురవీధుల్లో ఊరేగారు. ముందుగా ఆలయ అలంకార మండపంలో శ్రీవల్లి, దేవసేన సమేత కుమారస్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్లను సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చి, పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

భూత వాహనంపై స్వామి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వామి , అమ్మవార్లు గురువారం రాత్రి భూత వాహనంపై పురవీధుల్లో ఊరేగారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాళహస్తి - సత్యవేడు :
90100 03139